కష్టమర్ల విశ్వాసానికి..
పారదర్శక విధానాలకు..
ప్రతిరూపం
MESARA
Infra Developers Limited

# BNS
## BHARAT NEWS SPECTRUM
### ది న్యూ వాయిస్ ఆఫ్ న్యూ భారత్

కష్టమర్ల విశ్వాసానికి..
పారదర్శక విధానాలకు..
ప్రతిరూపం
MESARA
Infra Developers Limited

సంపుటి - 01 సంచిక -88 తెలంగాణ ఆంధ్రప్రదేశ్ 06-04-2026 సోమవారం పేజీలు : 6

# అజారుద్దీన్‌కు టైమ్ లిమిట్ టెన్షన్
## ఏప్రిల్ 30 డెడ్‌లైన్ కీలకం

- ఎమ్మెల్సీ అవ్వాలి.. లేదంటే పదవి గుడ్‌బై
- ఎమ్మెల్యే ఛాన్స్ దాదాపు లేదు
- నిజామాబాద్ సీటు క్లియర్ కాదు
- గవర్నర్ కోటా మాత్రమే ఆశ
- కోర్టు కేసులతో క్లిష్ట పరిస్థితి
- కేబినెట్ నిర్ణయం కీలకం
- గవర్నర్ గ్రీన్ సిగ్నల్ కోసం వెయిట్
- మంత్రిపదవిపై సస్పెన్స్ కొనసాగుతుంది



**న్యూస్ డెస్క్, 05 ఏప్రిల్ (బిఎన్ఎస్):** మంత్రి అజారుద్దీన్ పదవికి చిక్కులు వచ్చేలా కనిపిస్తున్నాయి. ఆయన మంత్రిగా కొనసాగాలంటే ఈ నెల 30లోగా ఎమ్మెల్సీగా నియమితులు కావాల్సిన అనివార్య పరిస్థితులు ఉత్పన్నమయ్యాయి. గతేడాది అక్టోబర్ 31న ఆయన మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. నిబంధనల ప్రకారం చట్టసభల్లో సభ్యుడు కాకుండా మంత్రి పదవి చేపడితే కచ్చితంగా ఆరు నెలల్లో ఎమ్మెల్యే లేదా ఎమ్మెల్సీగా ఎన్నిక కావాల్సి ఉంటుంది. అజారుద్దీన్ కు ఈ నెల 30తో ఆ గడువు ముగుస్తుండడంతో.. ఆయన ఎమ్మెల్సీ కాకపోతే మంత్రి పదవి కోల్పోక తప్పదని శాసనసభా నిపుణులు చెబుతున్నారు. దీంతో అజారుద్దీన్ మంత్రి పదవి వ్యవహారం ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది.

అనేక చిక్కుముడులు

ప్రస్తుతం అజారుద్దీన్ ఎమ్మెల్యే అయ్యే అవకాశం ఎలాగూ లేదు. ఇక ఎమ్మెల్సీ ఆప్షన్ చూస్తే కల్వకుంట్ల కవిత రాజీనామాతో నిజామాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానం ఖాళీగా ఉంది. కానీ జెడ్పీ ఎన్నికలు ఇంకా జరగనందున.. అక్కడ ఓటర్లు లేరు. జెడ్పీ ఎన్నికల తర్వాతే నిజామాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ సీటు భర్తీ కానున్నది. మరోవైపు గవర్నర్ కోటాలోని ముగ్గురు ఎమ్మెల్సీల పదవీ కాలం నవంబరులో ముగియనున్నది. ఆ మూడు ఖాళీల్లో ఒక స్థానానికి అజారుద్దీన్ పేరును మంత్రివర్గం సిఫార్సు చేయాల్సి ఉంటుంది. అయితే ఈనెల 30లోగా ఎమ్మెల్సీగా ఎన్నిక కాకుంటే ఆయన మంత్రిపదవికి రాజీనామా చేయక తప్పదని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. అయితే రాజీనామా చేసిన తర్వాత మళ్లీ మే 1 నుంచి మంత్రి పదవిని చేపట్టినా కూడా.. మళ్లీ ఆరునెలల్లోగా.. అంటే అక్టోబర్ లోగా ఎమ్మెల్సీగా నియమితులు కావాల్సి ఉంటుంది.

గవర్నర్ నిర్ణయమే కీలకం

ప్రస్తుతం రాష్ట్రంలో రెండు ఎమ్మెల్సీ పదవులు గవర్నర్ కోటాలో ఖాళీగా ఉన్నాయి. వీటిపై గత బీఆర్ఎస్ నుంచి ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాం వరకు వివాదాలు కొనసాగుతున్నాయి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా కోదండరామ్, అమిర్ అలీ ఖాన్ పేర్లను రాష్ట్ర మంత్రివర్గం సిఫార్సు చేసింది. దీన్ని సవాల్ చేస్తూ బీఆర్ఎస్ హాయాంలో గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా సిఫార్సు చేయబడ్డ వారు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. దీంతో కోదండరాం, అమిర్ అలీ ఎమ్మెల్సీ పదవులను సుప్రీంకోర్టు కొట్టేసింది.

మిగతాది 2 లో


# అనంతపురం జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటన
## తాడిపత్రిలో నీటి భద్రతపై సాగునీటి సంఘాలు, రైతులతో సమావేశం



**అమరావతి ,ఏప్రిల్ 05(బిఎన్ఎస్):** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోమవారం అనంతపురం జిల్లాలో పర్యటించనున్నారు. తాడిపత్రి నియోజకవర్గం యాడికిలో నిర్వహించనున్న 'సాగునీటి భద్రత–సాగునీటి సంఘాల బాధ్యత' అనే కార్యక్రమంలో సీఎం పాల్గొంటారు. అక్కడ సాగునీటి సంఘాలు, రైతులతో ముఖ్యమంత్రి సమావేశం కానున్నారు. హంద్రీనీవా కాలువ ద్వారా నీటి ప్రయోజనాలు అందుకుంటున్న రైతులతో ముఖ్యమంత్రి మాట్లాడనున్నారు. కాలువ విస్తరణ ద్వారా వివిధ ప్రాంతాలకు చేరుకున్న నీటి ప్రవాహాలు, సాగు ప్రాంతాలు, నీటి లభ్యత తదితర అంశాలపై ముఖ్యమంత్రి వారితో చర్చించనున్నారు.

# అల్లూరి జిల్లాలో భూప్రకంపనలు

**న్యూస్ డెస్క్, 05 ఏప్రిల్ (బిఎన్ఎస్):** ఏపీలోని మన్యం ప్రాంతంలో శనివారం రాత్రి భూ ప్రకంపనలు కలకలం రేపాయి. శనివారం రాత్రి సుమారు 11:30 గంటల సమయంలో అల్లూరి సీతారామరాజు జిల్లాలోని పలు ప్రాంతాల్లో 30 సెకండ్లపాటు స్వల్ప భూప్రకంపనలు సంభవించాయి.




# కుప్పకూలిన 4 అంతస్తుల భవనం
## ఇద్దరు మృతి, శిథిలాల కింద మరికొందరు!




**న్యూస్ డెస్క్, 05 ఏప్రిల్ (బిఎన్ఎస్):** భారీ భవనం కుప్పకూలి ఇద్దరు ప్రాణాలు కోల్పోగా మరికొంత మంది శిథిలాల కింద చిక్కుకున్నారు. ఈ షాకింగ్ ఘటన శనివారం రాత్రి మధ్యప్రదేశ్‌లోని అనుప్పూర్ జిల్లా కోత్మా పట్టణంలో చోటు చేసుకుంది.

# పాలమూరులో హైటెక్ వ్యభిచారం




న్యూస్ డెస్క్, 05 ఏప్రిల్ (బిఎన్ఎస్): మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో భారీ వ్యభిచార సామ్రాజ్యం విస్తరించింది. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని నడిబొడ్డున అశోక్ టాకీస్ ప్రాంతంలో పోలీసుల దాడులతో ఏడుగురు విటులతో పాటు ఇద్దరు మహిళలు దొరకడం విస్మయానికి గురిచేస్తుంది. పోలీసులు నిత్యం గస్తీ నిర్వహించే అశోక్ టాకీస్ వంటి రద్దీ ప్రాంతాలు, నివాస గృహాలు అధికంగా ఉండే మర్లు, బైపాస్ రోడ్డు ప్రాంతాలను కూడా తమ అడ్డాలుగా మార్చుకున్న సదరు వ్యక్తులు వేలాది మంది విటులతో ఒక వ్యవస్థీకృత నేర సామ్రాజ్యాన్ని నిర్మించినట్లు సమాచారం.

మూడంచెల భద్రత.. కోడింగ్ భాష!

నిర్వాహకుడు తన చుట్టూ 20 మంది అనుచరులతో ఒక ప్రత్యేక భద్రతా వలయాన్ని ఏర్పాటు చేసుకున్నాడని, ఎవరికీ అనుమానం రాకుండా ఎప్పటికప్పుడు అద్దె ఇళ్లను మారుస్తూ (సుమారు 40 ఇళ్లు) దందాను గుట్టుగా నడిపిస్తున్నాడని స్థానికులు ఆరోపిస్తున్నారు. సోషల్ మీడియా ద్వారా మహిళల ఫోటోలను విటులకు పంపిస్తూ, కోడింగ్ భాషలో వ్యవహారాలు నడిపిస్తున్నా పోలీసులకు చిక్కకపోవడం గమనార్హం. మహబూబ్ నగర్ జిల్లా పరిధిలో సుమారుగా రెండువేల మందికి పైగా కాంటాక్ట్స్ తో ఈ దందాను గుట్టుగా సాగిస్తున్నారు. గత వారం రోజుల క్రితం పోలీస్ దాడులతో పట్టుబడిన సదరు వ్యక్తి స్టేషన్ బెయిల్ తీసుకుని మళ్లీ దందా షురూ చేసినట్లు సమాచారం.

# రెస్టారెంట్‌లోకి దూసుకెళ్లిన విమానం.. నలుగురు దుర్మరణం




**న్యూస్ డెస్క్, 05 ఏప్రిల్ (బిఎన్ఎస్):** బ్రెజిల్ లో ఓ రెస్టారెంట్ లోకి విమానం దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో నలుగురు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నాయి. దక్షిణ బ్రెజిల్‌లో శుక్రవారం ఈ ఘటన జరిగింది. ఒక చిన్న విమానం ఆరుగురితో కాపావో డా కానావో విమానాశ్రయం నుంచి బయలుదేరింది.

# తండ్రిని చంపిన కొడుకులు..
## మహిళతో అక్రమ సంబంధమే కారణమా!?




# కూతురు విడాకులు.. పేరెంట్స్ గ్రాండ్ సెలబ్రేషన్స్




# తెలంగాణ హైకోర్టు జోన్-2 భవన నిర్మాణానికి సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ శంకుస్థాపన




**న్యూస్ డెస్క్, 05 ఏప్రిల్ (బిఎన్ఎస్):** తెలంగాణ న్యాయ వ్యవస్థ చరిత్రలో ఆదివారం మరో కీలక అడుగు పడింది. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ పరిధిలోని బుద్వేల్‌లో అత్యున్నత ప్రమాణాలతో నిర్మించనున్న హైకోర్టు జోన్–2 భవన నిర్మాణ పనులకు సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ శంకుస్థాపన చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో సుప్రీంకోర్టు, హైకోర్టుకు చెందిన పలువురు ప్రముఖ న్యాయమూర్తులు పాల్గొన్నారు.

సుమారు 100 ఎకరాల విస్తీర్ణంలో రూపుదిద్దుకుంటున్న ఈ నూతన ప్రాంగణంలో అత్యాధునిక వసతులతో కూడిన కోర్టు గదులు, డిజిటల్ లైబ్రరీలు, పరిపాలనా విభాగాలు అందుబాటులోకి రానున్నాయి. ఈ ప్రాజెక్టులో భాగంగా రెండో దశలో న్యాయమూర్తుల క్వార్టర్ల నిర్మాణాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్నారు. ప్రస్తుతం ఉన్న హైకోర్టు భవనం వారసత్వ కట్టడంగా ఉన్నందున, భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా బుద్వేల్‌లో ఈ కొత్త కాంప్లెక్స్‌ను ప్రభుత్వం నిర్మిస్తున్న విషయం తెలిసిందే. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మితమవుతున్న ఈ జోన్–2 భవనం ద్వారా న్యాయ సేవల వేగం మరింత పెరుగుతుందని అధికారులు వెల్లడించారు.

# లోయలో పడ్డ పర్యాటకుల వాహనం.. నలుగురు మృతి




**న్యూస్ డెస్క్, 05 ఏప్రిల్ (బిఎన్ఎస్):** పర్యాటకులతో వెళ్తున్న వాహనం అర్ధరాత్రి అదుపుతప్పి లోయలో పడిపోవడంతో నలుగురు ప్రాణాలు కోల్పోయారు. ఈ షాకింగ్ ఘటన హిమాచల్ ప్రదేశ్‌లోని కులు జిల్లాలో శనివారం రాత్రి దాటిన తర్వాత చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో మృతి చెందిన వారిలో ఇద్దరు మహిళలు ఉన్నారు. ఈ ప్రమాదంలో మరో 14 మంది తీవ్రంగా గాయపడ్డారు.

# ఫ్రిడ్జ్‌లో చెలరేగిన మంటలు.. ఇద్దరు దుర్మరణం



BNS BHARAT NEWS SPECTRUM
ది న్యూ వాయిస్ ఆఫ్ న్యూ భారత్
06-04-2026

# తెలంగాణ హైకోర్టు జోన్-2 భవన నిర్మాణానికి సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ శంకుస్థాపన

మొదటి పేజీ తరువాయి

న్యాయవ్యవస్థ బలోపేతం: జస్టిస్ సూర్యకాంత్

తెలంగాణ రాష్ట్రంలో పెరుగుతున్న జనాభా, న్యాయపరమైన అవసరాలకు అనుగుణంగా అత్యాధునిక మౌలిక సదుపాయాలు కల్పించడం అభినందనీయమని జస్టిస్ సూర్యకాంత్ పేర్కొన్నారు. న్యాయవ్యవస్థకు అవసరమైన భవనాలు, సాంకేతికతను అందించడం ద్వారా సామాన్యులకు త్వరితగతిన న్యాయం అందుతుందని అన్నారు. కొత్త హైకోర్టు ప్రాంగణం కోసం అత్యంత విలువైన భూమిని కేటాయించినందుకు, నిర్మాణ పనులకు పూర్తి సహకారం అందిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వాన్ని జస్టిస్ సూర్యకాంత్ అభినందించారు.

# తండ్రిని చంపిన కొడుకులు.. మహిళతో అక్రమ సంబంధమే కారణమా!?

న్యూస్ డెస్క్, 05 ఏప్రిల్ (బిఎన్ఎస్): భూపాలపల్లి జిల్లా రేగొండ మండలంలోని రేపాక గ్రామంలో తండ్రి అక్రమ సంబంధం పెట్టుకున్నాడని అనుమానంతో కొడుకులు తండ్రిని హత్య చేసిన ఘటన శనివారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. రేగొండ మండలంలోని రేపాక గ్రామానికి చెందిన కుర్రె చేరాలు గ్రామంలో ఒంటరిగా ఉంటుండగా, అతని భార్య కుమారుల వద్ద హైదరాబాద్ లో ఉంటున్నారు. కుమారులు శనివారం గ్రామానికి రాగా మరో మహిళతో ఉండటం గమనించి దాడి చేసినట్లు సమాచారం.

చేరాలుకు తీవ్ర గాయాలవడంతో ఎంజీఎంకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మర్డర్ జరిగిన విషయం తెలిసిన వెంటనే పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరిస్తున్నారు. హత్యకు వివాహేతర సంబంధమే కారణమని పోలీసులు అనుమానిస్తున్నారు. మహిళా పరకాల హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నట్లు సమాచారం. చేరాలకు భార్య సులోచన, కూతుళ్లు సరిత, సౌజన్య, కొడుకులు రామ్, లక్ష్మణ్ ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# కూతురు విడాకులు.. పేరెంట్స్ గ్రాండ్ సెలబ్రేషన్స్




న్యూస్ డెస్క్, 05 ఏప్రిల్ (బిఎన్ఎస్): పెళ్లి అంటే నూరేళ్లు కలిసి సాగాల్సిన ప్రయాణం. కానీ కొంత మంది జీవితాల్లో ఇది పూర్తిగా భిన్నమైన పరిస్థితులు రావచ్చు. తమ జీవిత భాగస్వామితో ఏర్పడే పొరపచ్చాలు, ఇతర కారణాలతో విడాకుల వరకు దారి తీయవచ్చు. డైవర్స్ అంటే తమ తమ జీవితాల్లో అది పెద్ద విషాదమే. కానీ యూపీలోని మీరట్‌లో మాత్రం తమ కూతురుకి విడాకులు మంజూరు కావడంతో ఆమె తల్లిదండ్రులు గ్రాండ్‌గా సెలబ్రేషన్స్ చేశారు. డప్పులు వాయిస్తూ డాన్సులు చేశారు. 'ఐ లవ్ మై డాటర్' అని ముద్రించి ఉన్న టీ షర్టులు ధరించి ఆమెను పుట్టింటివారు ఆనందంగా స్వాగతించారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

రిటైర్డ్ జడ్జి జ్ఞానేంద్ర శర్మ ఏకైక కుమార్తె ప్రణిత శర్మకు 2018 డిసెంబర్ 14న ఆర్మీ మేజర్‌తో వివాహం జరిగింది. ఈ జంట అన్యోన్యంగా జీవితం కొనసాగిస్తుందని బంధువులంతా భావించారు. ఎన్నో ఆశలతో అత్తారింట్లో అడుగు పెట్టిన ప్రణితకు అక్కడ పరిస్థితులు భిన్నంగా కనిపించాయి. కాలం గడిచే కొద్దీ అత్తామామల వేధింపులు మరింత కఠిన తరం అయ్యాయి. దీంతో ఆమె మానసికంగా, శారీరకంగా ఇబ్బందులు పడాల్సి వచ్చింది. కొడుకు పుట్టాక కూడా పరిస్థితుల్లో మార్పు రాకపోవడంతో ఇక కఠిన నిర్ణయం తీసుకుంది. ఇక తన భర్త కుటుంబం వేధింపులను భరించలేనని తనకు విడాకులు ఇప్పించాలంటూ మీరట్ ఫ్యామిలీ కోర్టును ఆశ్రయించింది. విచారణ జరిపిన కోర్టు 4 ఏప్రిల్ 2026న విడాకులు మంజూరు చేసింది. సైకాలజీలో పోస్ట్ గ్రాడ్యుయేట్ చేసిన ప్రణీత ఓ జ్యుడిషియల్ అకాడమిలో ఫైనాన్స్ డైరెక్టర్‌గా పని చేస్తున్నారు. తనకు విడాకులు మంజూరైన సందర్భంగా తన అనుభవాన్ని పంచుకుంటూ ఎలాంటి వేధింపులైనా ఎదురైనప్పుడు మౌనంగా ఉండవద్దని, అలాగే మీ కూతురికి పెళ్లి చేసే విషయంలో తొందరపడవద్దని తల్లిదండ్రులకు సూచించారు. మీమీ కూతుర్లను చదివించాలని తన కాళ్లపై నిలబడేలా తీర్చిదిద్ది ఆ తర్వాతే వివాహం చేయాలని కోరారు.

# అనంతపురం జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటన

మొదటి పేజీ తరువాయి

సమర్థ నీటి నిర్వహణతో రాష్ట్రవ్యాప్తంగా సాధించిన నీటి భద్రత, రిజర్వాయర్లలో నీటి నిల్వలు, భూగర్భ జలాలు తదితర అంశాలపై సీఎం మాట్లాడనున్నారు. ప్రత్యేకించి సాగునీటి సంఘాలకు వంద రోజుల ప్రణాళికను ఇచ్చేలా ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేయనున్నారు. బహిరంగ సభలో పాల్గొన్న అనంతరం వేములపాడు సమీపంలో పెండేకల్లు రిజర్వాయర్ ప్రాంతానికి వెళ్తారు. వర్షాధార ప్రాంతంగా ప్రీమాన్సూన్ డ్రై సోయింగ్ విధానంలో హాఫ్ మూన్ వ్యవసాయ కార్యాచరణను ముఖ్యమంత్రి పరిశీలించనున్నారు.

ముఖ్యమంత్రి పర్యటన వివరాలు

అనంతపురం తాడిపత్రి నియోజకవర్గ పర్యటనలో భాగంగా సీఎం చంద్రబాబు అమరావతి నుంచి 10.30 గంటలకు బయలుదేరి 12.10 గంటలకు యాడికి మండలం, వేములపాడు చేరుకుంటారు. 12.30 గంటలకు యాడికి మార్కెట్ యార్డ్ సమీపంలో ఏర్పాటు చేసిన ప్రజావేదిక సభలో పాల్గొని ప్రసంగిస్తారు. 02.40 గంటలకు వేములపాడు గ్రామానికి చేరుకుంటారు. అక్కడ పెండేకల్లు రిజర్వాయర్ పనులు పరిశీలిస్తారు. దీని తర్వాత 03.40 గంటలకు వేములపాడులో నియోజకరవ్గ నేతలు, కార్యకర్తలతో సమీక్షా సమావేశం నిర్వహిస్తారు. తాడిపత్రి నియోజకవర్గ పర్యటన ముగించుకుని రాత్రి 07.35 గంటలకు అమరావతి చేరుకుంటారు.

# చౌడేశ్వరి పరువుహత్య కేసు : సీఐపై సస్పెన్షన్ వేటు



న్యూస్ డెస్క్, 05 ఏప్రిల్ (బిఎన్ఎస్): పల్నాడు జిల్లాలో గత నెల 18న పరువు హత్యకు గురైన చౌడేశ్వరి కేసులో.. మాచర్ల సీఐ వెంకట రమణపై సస్పెన్షన్ వేటు పడింది. ఆమె హత్యకేసులో తల్లిదండ్రులతోపాటు సీఐ పాత్ర కూడా ఉందని విచారణలో తేలడంతో.. ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. అతన్ని వెంటనే సస్పెండ్ చేస్తూ జిల్లా ఎస్పీ కృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రియుడు నాగరాజును పెళ్లి చేసుకున్న కూతురిపై చౌడేశ్వరి తల్లిదండ్రులు కోపం పెంచుకున్నారు. తమను కాదని వెళ్లిపోయిన కూతుర్ని అంతమొందించాలని భావించారు. ఇందుకు చౌడేశ్వరిని తిరిగి ఇంటికి తీసుకొచ్చేందుకు సీఐ వెంకటరమణ సహకరించాడు. ఈ పనికోసం సీఐ వారి నుంచి భారీగా డబ్బు తీసుకున్నట్లు తేలింది. తొలుత ఆత్మహత్యగా చిత్రీకరించేందుకు ప్రయత్నించగా.. ఆ సమయంలో సీఐ లేకపోవడంతో ఆ కుట్రలేవీ సాగలేదు. పోస్టుమార్టం రిపోర్టులో ఆత్మహత్య కాదని తేలడంతో అసలు విషయం బయటపడింది. సీఐపై ఆరోపణలు రావడంతో ఉన్నతాధికారులు అతని పాత్రపై విచారణ చేశారు. కీలకంగా వ్యవహరించాడని తేలడంతో సస్పెండ్ చేశారు.

# ఇన్ స్టాగ్రామ్ లవ్.. మచిలీపట్నంలో యువతి ఆత్మహత్య

న్యూస్ డెస్క్, 05 ఏప్రిల్ (బిఎన్ఎస్): రాష్ట్రంలోని కృష్ణాజిల్లా మచిలీపట్నం గొడుగుపేటలో విషాద ఘటన చోటుచేసుకుంది. ఇన్ స్టాగ్రామ్ లో పరిచయమైన వ్యక్తి ప్రేమ పేరుతో మోసం చేయడంతో యువతి ఆత్మహత్యకు పాల్పడింది. రూ.5 లక్షలు కట్నం ఇస్తేనే పెళ్లికి ఒప్పుకుంటానని తెగేసి చెప్పడంతో చేసేది లేక ఎలుకల మందు మింగింది. గొడుగుపేటకు చెందిన రాగశ్రీకి ఇన్ స్టాగ్రామ్ లో కోనసీమ జిల్లా మండపేటకు చెందిన లీలా కుమార్ అనే వ్యక్తితో పరిచయం ఏర్పడింది. వారిద్దరి పరిచయం ప్రేమగా మారింది. రాగశ్రీ పెళ్లి ప్రస్తావన తీసుకురాగా.. తనకు రూ.5 లక్షలు కట్నం ఇస్తేనే పెళ్లి చేసుకుంటానని చెప్పాడు. దీంతో ఇద్దరి మధ్య విభేదాలు తలెత్తాయి. మనస్తాపంతో రాగశ్రీ ఎలుకల మందు తిని ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా.. కుటుంబ సభ్యులు స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో విజయవాడ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ రాగశ్రీ మరణించింది. కూతురి ఆత్మహత్యపై తండ్రి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రేమ పేరుతో తనకూతురిని లీలా కుమార్ ఇబ్బంది పెట్టాడని, అతన్ని అరెస్ట్ చేసి, శిక్షించాలని డిమాండ్ చేశారు. రాగశ్రీ ఆత్మహత్య స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.

# కుప్పకూలిన 4 అంతస్తుల భవనం.. ఇద్దరు మృతి, శిథిలాల కింద మరికొందరు!

మొదటి పేజీ తరువాయి

ఈ ప్రమాదంలో ఇప్పటివరకు ఇద్దరు వ్యక్తులు మరణించగా, శిథిలాల కింద మరికొంతమంది చిక్కుకున్నట్లు అధికారులు భావిస్తున్నారు. కోత్వా ప్రధాన మార్కెట్ ప్రాంతంలోని ఒక 4 అంతస్తుల పాత భవనం ఒక్కసారిగా కుప్పకూలింది. ప్రమాదం జరిగిన సమయంలో భవనంలో నివసిస్తున్న వారితో పాటు కింద ఉన్న దుకాణాల్లో కొందరు వ్యక్తులు ఉన్నట్లు సమాచారం. శిథిలాల నుంచి ఇప్పటివరకు ఇద్దరి మృతదేహాలను వెలికితీసినట్లు అధికారులు తెలిపారు. అలాగే గాయపడిన మరో ముగ్గురిని వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

ఈ ఘోర ప్రమాద సమాచారం అందిన వెంటనే జిల్లా యంత్రాంగం, ఎన్డీఆర్ఎఫ్, స్థానిక పోలీసులు రంగంలోకి దిగారు. జేసీబీల సహాయంతో శిథిలాలను తొలగించి లోపల చిక్కుకున్న వారిని బయటకు తీసేందుకు యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు. రాత్రి నుంచి ఈ రెస్క్యూ ఆపరేషన్ చేస్తున్నారు. ఇదిలా ఉంటే ప్రమాదంలో కూలిన భవనం చాలా పాతది కావడం, ఇటీవలే కురిసిన వర్షాల వల్ల పునాదులు బలహీనపడటం వల్లే ఈ ప్రమాదం జరిగి ఉండవచ్చని ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. అయితే, దీనిపై పూర్తి స్థాయి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తెలిపారు. శిథిలాల కింద ఇంకా ఎంత మంది ఉన్నారనేది స్పష్టంగా తెలియకపోవడంతో గాలింపు చర్యలు ముమ్మరంగా సాగుతున్నాయి.

# లోయలో పడ్డ పర్యాటకుల వాహనం.. నలుగురు మృతి

మొదటి పేజీ తరువాయి

బంజార్ సబ్ డివిజన్ పరిధిలోని ఘియాగి సమీపంలో ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు. పర్యాటకులు ప్రయాణిస్తున్న టెంపో ట్రావెలర్ నియంత్రణ తప్పి రహదారి పక్కనే ఉన్న లోతైన లోయలోకి దూసుకెళ్లినట్లు గుర్తించారు.

భారీ వర్షాల కారణంగా రహదారిపై ఏర్పడిన బురద, జారే స్వభావం వల్ల వాహనం స్కిడ్ అయ్యి లోయలో పడిపోయినట్లు పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు. ప్రమాదం జరిగిన సమయంలో వాహనంలో మొత్తం 22 మంది ఉన్నారని,.. ప్రమాద సమాచారం అందిన వెంటనే స్థానిక పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది, స్థానికులు రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అలాగే ఈ ప్రమాదంలో గాయపడిన వారిని వెంటనే బంజార్‌లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు తరలించారు.

వీరిలో ఒకరి పరిస్థితి అత్యంత విషమంగా ఉండటంతో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ పర్యాటకులంతా ఢిల్లీ నుంచి కులు మనాలీ సందర్శనకు వచ్చినట్లు పోలీసులు గుర్తించారు. ప్రమాదానికి గురైన వారు జిబి లోని ఒక హోటల్‌లో బస చేస్తున్నట్లు సమాచారం. మృతుల వివరాలను సేకరించి వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు.

# అజారుద్దీన్‌కు టైమ్ లిమిట్ టెన్షన్ ఏప్రిల్ 30 డెడ్‌లైన్ కీలకం

మొదటి పేజీ తరువాయి

ఆ తర్వాత రాష్ట్ర మంత్రివర్గం అమీర్ అలీ ఖాన్ స్థానంలో అజారుద్దీన్ పేరును చేర్చి.. మళ్లీ కోదండరాం, అజారుద్దీన్ పేర్లను సిఫార్సు చేసింది. ఈ అంశం న్యాయస్థానంలో ఉండటంతో వారు ఎమ్మెల్సీలుగా ప్రమాణ స్వీకారం చేయలేదు. ఈ లోగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక రావడంతో.. ఆ సమయంలో అజారుద్దీన్ ను మంత్రిగా నియమించారు. దీంతో ఆయన ఆరు నెలల్లోగా ఎమ్మెల్సీగా ఎన్నిక కావాల్సి అనివార్యత ఏర్పడింది. అయితే కోదండరాం, అజారుద్దీన్ ఎమ్మెల్సీల వ్యవహారంపై ఇటీవల సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసినట్లు శాసనసభా నిపుణులు చెబుతున్నారు. తెలంగాణలో ఎమ్మెల్సీలను ఎంపిక చేసేందుకు తమ ఉత్తర్వులు అడ్డంకి కావని చెప్పినట్లు పేర్కొంటున్నారు. ఇప్పటికే కోదండరాం, అజారుద్దీన్ ల ఫైల్ గవర్నర్ దగ్గర పెండింగ్ ఉన్నదని, దానికి ఆయన గ్రీన్ సిగ్నల్ ఇస్తే ఇద్దరు ఎమ్మెల్సీలుగా ప్రమాణ స్వీకారానికి లైన్ క్లియర్ అవుతుందని అధికార వర్గాలు చెప్తున్నాయి. ఆ విధంగా కాకపోతే మరోసారి మంత్రివర్గం అజారుద్దీన్ పేరును గవర్నర్ కోటాలో సిఫార్సు చేయాల్సి ఉంటుందని చెప్తున్నారు. అయితే గవర్నర్ కోటా ఎంపికకు రాష్ట్ర కేబినెట్ మళ్లీ తీర్మానాన్ని చేస్తుందా? లేక గతంలో కోదండరాం, అజారుద్దీన్ పేర్లను ఎంపిక చేస్తూ చేసిన తీర్మానాన్ని ఆమోదించమని గవర్నర్ ను ప్రభుత్వం కోరుతుందా? అనే అంశం ఇప్పుడు కీలకంగా ఉంది. ఈ నెల 30 లోపు రాష్ట్ర ప్రభుత్వం ఈ వ్యవహారాన్ని తేలిస్తే.. అజారుద్దీన్ మంత్రిగా కొనసాగేందుకు ఎలాంటి ఇబ్బందులు ఉండవు. ఈ వ్యవహారంలో గవర్నర్ నిర్ణయమే అత్యంత కీలకంగా మారింది. మొత్తానికి అజారుద్దీన్ మంత్రి పదవి వ్యవహారం ఈ నెలలోనే తేల్చాల్సిన పరిస్థితులు నెలకొనడంతో రాజకీయంగా ఈ అంశం ఉత్కంఠకు గురిచేస్తున్నది.

# పాలమూరులో హైటెక్ వ్యభిచారం

మొదటి పేజీ తరువాయి



వైఫల్యమా? పరోక్ష సహకారమా?

బలమైన ఇంటెలిజెన్స్ వ్యవస్థ ఉన్నప్పటికీ, ఇంత పెద్ద స్థాయిలో ఆరేళ్లుగా దందా సాగుతుంటే పోలీసులు కనీసం కనిపెట్టలేకపోవడంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రజలు నివసించే కాలనీల్లో ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలు సాగడం వల్ల సామాన్య ప్రజలు, యువత పెడదారి పట్టే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తమవుతోంది. ఇంత బహిరంగంగా సాగుతున్న ఈ దందా వెనుక ఎవరున్నారన్న చర్చ జిల్లా కేంద్రంలో జోరుగా సాగుతుంది.

పోలీసుల కళ్ళు గప్పి..

గత ఆరు సంవత్సరాలుగా జిల్లా కేంద్రంలో నిర్వాహకులు పోలీసుల కళ్ళు గప్పి తమ తతంగాలను కొనసాగించడం విమర్శలకు దారి తీసింది. చిన్న సంఘటన జరిగిన పోలీసుల దృష్టికి వస్తుంది. కానీ వందలాది మందితో హైటెక్ స్థాయిలో జరుగుతున్న ఈ వ్యవహారాలు అత్యంత పకడ్బందీగా జరగడంతో పోలీసులు సైతం పసిగట్టలేకపోయారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఈ చీకటి సామ్రాజ్యంపై ఉక్కుపాదం మోపాలని ప్రజలు కోరుతున్నారు.

# తారామతి రిసార్ట్ పార్టీ.. ఆరుగురికి గంజాయి పాజిటివ్?



న్యూస్ డెస్క్, 05 ఏప్రిల్ (బిఎన్ఎస్): నగరంలోని గోల్కొండ తారామతి రిసార్టులో మోర్ దేన్ ఫ్రెండ్స్ పేరుతో నిర్వహించిన ఈవెంట్ పై.. ఈగల్ టీమ్ రైడ్ చేసిన విషయం తెలిసిందే. ఈ ఈవెంట్ కు 200-300 మంది హాజరవ్వగా.. వారిలో పలువురు బాలీవుడ్ కు చెందినవారు కూడా ఉన్నారు. పార్టీలో మద్యం ఏరులై పారగా.. అనుమానంతో 36 మందికి డ్రగ్స్ టెస్ట్ చేశారు. వీరిలో 6 మందికి డ్రగ్స్ పాజిటివ్ రాగా.. వారిలో ఒక మహిళ కూడా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. పాజిటివ్ వచ్చిన వ్యక్తుల్లో భార్యభర్తలు, ఒక మేల్ మోడల్, ఇతరులు బిజినెస్ చేస్తున్నట్లు గుర్తించారు. వీరిని మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచిన తర్వాత రిహాబిలిటేషన్ సెంటర్ కు పంపుతారని తెలుస్తోంది. తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ఈగల్ టీమ్ కృషి చేస్తుండగా.. మరోవైపు ఇలాంటి పార్టీల్లో డ్రగ్స్, గంజాయి వాడకం కొత్త సవాళ్లను విసురుతోంది.

# అల్లూరి జిల్లాలో భూప్రకంపనలు

న్యూస్ డెస్క్, 05 ఏప్రిల్ (బిఎన్ఎస్): ఏపీలోని మన్యం ప్రాంతంలో శనివారం రాత్రి భూప్రకంపనలు కలకలం రేపాయి. శనివారం రాత్రి సుమారు 11:30 గంటల సమయంలో అల్లూరి సీతారామరాజు జిల్లాలోని పలు ప్రాంతాల్లో 30 సెకండ్లపాటు స్వల్ప భూప్రకంపనలు సంభవించాయి. అరకు వ్యాలీ, పాడేరు, పెదబయలు, హుకుంపేట వంటి ఏజెన్సీ ప్రాంతాల్లో భూమి సుమారు 30 సెకన్ల పాటు కంపించడంతో జనం తీవ్ర భయాందోళనకు గురయ్యారు. గాఢ నిద్రలో ఉన్న గిరిజనులు ఒక్కసారిగా భూమి దద్దరిల్లడంతో ఉలిక్కిపడి లేచి, ప్రాణభయంతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. అరకు-పాడేరు ప్రాంతం సిస్మిక్ జోన్ పరిధిలోకి వస్తుండటంతో అప్పుడప్పుడు ఇలాంటి మార్పులు సహజమేనని నిపుణులు చెబుతున్నప్పటికీ, ఈ స్థాయి అనుభవం తమకు ఎన్నడూ లేదని స్థానికులు వాపోతున్నారు.

ఈ భూప్రకంపనల ప్రభావం కేవలం ఆంధ్రప్రదేశ్‌కే పరిమితం కాకుండా, పొరుగున ఉన్న ఒడిశా సరిహద్దు ప్రాంతాల్లో కూడా స్వల్పంగా కనిపించినట్లు సమాచారం. కొన్ని ఇళ్లలో అల్మారాల్లో ఉన్న సామాగ్రి కింద పడిపోవడం, గోడలకు స్వల్పంగా పగుళ్లు రావడం వంటి సంఘటనలు చోటుచేసుకున్నాయి. అయితే, తాజా నివేదికల ప్రకారం ఎక్కడా ఎటువంటి ప్రాణనష్టం లేదా ఎవరికీ గాయాలు అయినట్లు అధికారికంగా ధృవీకరించబడలేదు. దీనిని తక్కువ తీవ్రత కలిగిన మైనర్ ట్రెమర్ గా వాతావరణ, భూగర్భ పరిశోధన సంస్థలు భావిస్తున్నాయి.

# రెస్టారెంట్‌లోకి దూసుకెళ్లిన విమానం.. నలుగురు దుర్మరణం

న్యూస్ డెస్క్, 05 ఏప్రిల్ (బిఎన్ఎస్): బ్రెజిల్ లో ఓ రెస్టారెంట్ లోకి విమానం దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో నలుగురు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నాయి. దక్షిణ బ్రెజిల్‌లో శుక్రవారం ఈ ఘటన జరిగింది. ఒక చిన్న విమానం ఆరుగురితో కాపావో డా కానావో విమానాశ్రయం నుంచి బయలుదేరింది. టేకాఫ్ అయిన వెంటనే విమానం రన్‌వే చివరన ఉన్న ఒక స్తంభాన్ని ఢీకొట్టింది.

ఈ క్రమంలో పక్కనే ఉన్న మరో రెస్టారెంట్‌లోకి దూసుకెళ్లి కూలిపోయింది. దాంతో పెద్ద ఎత్తున మంటలు ఎగిసిపడ్డాయి. ఈ ఘటనలో పైలట్ సహా ముగ్గురు ప్రయాణికులు ప్రాణాలు కోల్పోయారు. ఘటనా స్థలానికి సమీపంలో ఉన్న మరో ఇద్దరు గాయపడ్డారు. ప్రమాద సమయంలో రెస్టారెంట్ మూసేసి ఉంది. దాంతో భారీగా ప్రాణనష్టం తప్పిందని అధికారులు పేర్కొన్నారు. సహాయ సిబ్బంది వెంటనే రంగంలోకి దిగి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు.

ముందుజాగ్రత్తగా రెస్టారెంట్ సమీపంలోని నివాసితులను ఖాళీ చేయించారు. ఘటనపై అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికి గల కారణాలు తెలుసుకునేందుకు విచారణ చేస్తున్నారు.

# రెస్టారెంట్‌లోకి దూసుకెళ్లిన విమానం.. నలుగురు దుర్మరణం

మొదటి పేజీ తరువాయి

టేకాఫ్ అయిన వెంటనే విమానం రన్‌వే చివరన ఉన్న ఒక స్తంభాన్ని ఢీకొట్టింది.

ఈ క్రమంలో పక్కనే ఉన్న మరో రెస్టారెంట్‌లోకి దూసుకెళ్లి కూలిపోయింది. దాంతో పెద్ద ఎత్తున మంటలు ఎగిసిపడ్డాయి. ఈ ఘటనలో పైలట్ సహా ముగ్గురు ప్రయాణికులు ప్రాణాలు కోల్పోయారు. ఘటనా స్థలానికి సమీపంలో ఉన్న మరో ఇద్దరు గాయపడ్డారు. ప్రమాద సమయంలో రెస్టారెంట్ మూసేసి ఉంది. దాంతో భారీగా ప్రాణనష్టం తప్పిందని అధికారులు పేర్కొన్నారు. సహాయ సిబ్బంది వెంటనే రంగంలోకి దిగి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు.

ముందుజాగ్రత్తగా రెస్టారెంట్ సమీపంలోని నివాసితులను ఖాళీ చేయించారు. ఘటనపై అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికి గల కారణాలు తెలుసుకునేందుకు విచారణ చేస్తున్నారు.

# కేరళంలో భూభారతి అమలు చేస్తాం : మంత్రి పొంగులేటి శ్రీనివాస్



న్యూస్ డెస్క్, 05 ఏప్రిల్ (బిఎన్ఎస్): కేరళంలో యూడిఎఫ్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల మాదిరిగానే ప్రజలకు ఇచ్చే ప్రతి హామీని కచ్చితంగా అమలు చేస్తామని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. మావేలిక్కర అసెంబ్లీ నియోజకవర్గంలో యూడీఎఫ్ అభ్యర్థి ముతర రాజ్‌కు మద్దతుగా ఆదివారం నాడు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆరు గ్యారెంటీలను పారదర్శకంగా, సమర్థవంతంగా అమలు చేస్తూ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుందని తెలిపారు. అదే విధంగా కేరళంలోకూడా యూడిఎఫ్ ప్రభుత్వం ఏర్పడితే ఐదు గ్యారెంటీలను పూర్తిస్థాయిలో అమలు చేస్తామని హామీ ఇచ్చారు. కేరళంలో గత పది సంవత్సరాలుగా కొనసాగుతున్న ఎల్‌డిఎఫ్ పాలన ప్రజలను నిరాశపరిచిందని విమర్శించారు. అభివృద్ధి, ఉపాధి అవకాశాలు, పెట్టుబడుల ఆకర్షణ వంటి కీలక రంగాల్లో ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. "కేరళం ప్రజలు ఈసారి స్పష్టమైన మార్పు కోరుకుంటున్నారు. పది సంవత్సరాల అసమర్థ పాలనకు ముగింపు పలికి, అభివృద్ధి, పారదర్శక పాలన కోసం యూడిఎఫ్‌కు అధికారం అప్పగించాలి" అని మంత్రి పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా విభజన రాజకీయాలు చేస్తూ ప్రజల మధ్య విభేదాలు పెంచే బీజేపీకి కేరళం లో స్థానం లేదని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రజలకు నిజమైన ప్రత్యామ్నాయం యూడిఎఫ్ మాత్రమేనని స్పష్టం చేశారు."ఇది సాధారణ ఎన్నిక కాదు.. కేరళం భవిష్యత్తును నిర్ణయించే ఎన్నిక. ప్రజలు సరైన నిర్ణయం తీసుకుని ఎల్‌డిఎఫ్ ప్రభుత్వాన్ని గద్దె దించి, యూడిఎఫ్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తారు" అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు. మంత్రి పొంగులేటి ప్రచారానికి ప్రతిచోట ప్రజల నుంచి మంచి స్పందన లభించింది.

# ఉద్యమ స్ఫూర్తితో కొల్లూరు కదలిక

## మెసారా ఇన్‌ఫ్రా ఆధ్వర్యంలో ఏకమవుతున్న అసలైన ప్లాట్ యజమానులు

**కొల్లూరు భూముల వ్యవహారం ఇప్పుడు ఉద్యమ స్వరూపాన్ని సంతరించుకుంటోంది. ఎన్నో ఏళ్లుగా కొనసాగుతున్న అనిశ్చితి మధ్య, చట్టబద్ధంగా ప్లాట్లు కొనుగోలు చేసిన యజమానులు ఒకే వేదికపైకి చేరుతున్నారు. "మా హక్కులు మా చేతుల్లోనే సాధించాలి" అన్న సంకల్పంతో వారు ముందుకు అడుగులు వేస్తున్నారు. ఈ క్రమంలో మెసారా ఇన్‌ఫ్రా ఆధ్వర్యంలో ఐక్యంగా కదలడం ఈ ఉద్యమానికి దిశానిర్దేశంగా మారింది.**

MESARA
Infra Developers Limited

ఇప్పటివరకు విడివిడిగా ఉన్న యజమానులు ఇప్పుడు ఒక సమిష్టి శక్తిగా మారుతున్నారు. వ్యక్తిగతంగా ఎదుర్కొన్న సమస్యలను ఇప్పుడు సామూహికంగా పరిష్కరించుకోవాలన్న భావన బలపడుతోంది. ఈ ఐక్యతకు కేంద్రంగా మెసారా ఇన్‌ఫ్రా నిలవడం, ఉద్యమానికి ఒక స్థిరమైన రూపాన్ని ఇచ్చింది. "నమ్మకమైన నాయకత్వంతోనే విజయపథం సాధ్యం" అన్న విశ్వాసంతో యజమానులు సంస్థ వెంట నడుస్తున్నారు.

చట్టబద్ధ యాజమాన్యం -- ఉద్యమానికి పునాది

కొల్లూరు ప్రాంతంలో 1984లో భూములు చట్టబద్ధంగా ప్లాట్లుగా విభజించబడ్డాయి. అప్పటి ప్రభుత్వ నిబంధనల ప్రకారం జరిగిన ఈ విభజన, తదనంతర రిజిస్ట్రేషన్ లావాదేవీలు యాజమాన్యానికి బలమైన ఆధారంగా నిలిచాయి. వేలాది మంది కొనుగోలు దారులు తమ పేర్లపై హక్కులను నమోదు చేసుకుని ప్లాట్లను సొంతం చేసుకున్నారు.

కాలక్రమేణా ఈ ప్లాట్లు పలుమార్లు చేతులు మారినా, ప్రతి సారి చట్టబద్ధ విధానాల ప్రకారం రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొనసాగింది. అందువల్ల ప్రస్తుతం ఉన్న ప్లాట్ యజమానులకే అసలైన హక్కులు ఉన్నాయని వారు గట్టిగా చెబుతున్నారు. ఈ చట్టబద్ధతే ఇప్పుడు ఉద్యమానికి బలమైన పునాదిగా మారింది.

అభివృద్ధి వెనుక దాగిన సంక్లిష్టతలు

2002లో అవుటర్ రింగ్ రోడ్ ప్రతిపాదన వచ్చిన తరువాత కొల్లూరు ప్రాంతం అభివృద్ధి దిశగా వేగంగా మారింది. భూముల విలువలు పెరగడం, పెట్టుబడులు పెరగడం వంటి పరిణామాలు చోటుచేసుకున్నాయి. అయితే ఈ అభివృద్ధి నేపథ్యంలో కొన్ని వివాదాస్పద లావాదేవీలు చోటుచేసుకున్నాయని యజమానులు ఆరోపిస్తున్నారు.

ఇప్పటికే ప్లాట్లుగా ఉన్న భూములను ఎకరాలుగా చూపిస్తూ కొత్తగా విక్రయాలు జరగడం, అసలు యజమానుల హక్కులను ప్రభావితం చేసింది. దీంతో ఈ అంశం వివాదాస్పదంగా మారి, న్యాయపరమైన దిశలోకి వెళ్లింది. ఈ పరిణామాలు యజమానులను మరింత సంఘటితంగా మారేలా చేశాయి.

న్యాయపరమైన పోరాటం -- స్పష్టత కోసం కదలిక

కొల్లూరు భూముల వివాదం న్యాయపరమైన దిశలోకి వెళ్లిన తరువాత పరిస్థితుల్లో కొంత స్పష్టత ఏర్పడింది. ముఖ్యంగా చట్టబద్ధ రిజిస్ట్రేషన్ లావాదేవీల ప్రాముఖ్యత మరోసారి ముందుకు వచ్చింది. ఇది ప్లాట్ యజమానుల వాదనకు బలం చేకూర్చింది.

తమ హక్కులు చట్టబద్ధమైనవేనన్న నమ్మకంతో యజమానులు ఇప్పుడు మరింత ధైర్యంగా ముందుకు సాగుతున్నారు. ఈ పోరాటం కేవలం వ్యక్తిగత హక్కులకే కాకుండా, చట్టబద్ధతను నిలబెట్టే దిశగా మారింది. ఇదే ఉద్యమానికి మరింత బలం చేకూర్చుతోంది.

మెసారా ఇన్‌ఫ్రా -- ఐక్యతకు కేంద్ర బిందువు

ఈ మొత్తం పరిణామాల్లో మెసారా ఇన్‌ఫ్రా సంస్థ కీలక పాత్ర పోషిస్తోంది. చట్టబద్ధత, పారదర్శకతతో వ్యవహరించే సంస్థగా ఇది ప్లాట్ యజమానుల్లో విశ్వాసాన్ని పొందింది. తమ సమస్యలను అర్థం చేసుకుని, సరైన మార్గంలో పరిష్కారం చూపగల వేదిక ఇదేనన్న భావన బలపడుతోంది.

ఈ కారణంగా యజమానులు పెద్ద సంఖ్యలో మెసారా ఇన్‌ఫ్రా వెంట నడవాలని నిర్ణయిస్తున్నారు. సంస్థ ఆధ్వర్యంలో ఐక్యంగా కదలడం ద్వారానే తమ హక్కులను సాధించగలమన్న నమ్మకం వారిలో పెరిగింది. ఈ ఐక్యత ఉద్యమానికి ప్రధాన బలంగా మారింది.

నాయకత్వం -- దిశను నిర్దేశిస్తున్న శక్తి

మెసారా ఇన్‌ఫ్రా అధినేత మారెళ్ల పెంచల సుబ్బారెడ్డి నాయకత్వం ఈ ఉద్యమానికి దిశానిర్దేశంగా నిలుస్తోంది. విలువలకు కట్టుబడి, పారదర్శకంగా వ్యవహరించే నాయకుడిగా ఆయనకు ఉన్న గుర్తింపు యజమానుల్లో విశ్వాసాన్ని పెంచింది.

ఆయన మార్గదర్శకత్వంలో సమస్యకు చట్టబద్ధ పరిష్కారం లభిస్తుందని యజమానులు నమ్ముతున్నారు. ఈ విశ్వాసమే వారిని ఒకే వేదికపైకి తీసుకువచ్చింది. నాయకత్వంపై ఉన్న ఈ నమ్మకం ఉద్యమాన్ని మరింత బలంగా ముందుకు నడిపిస్తోంది.

ఐక్య శక్తిగా మారుతున్న ప్లాట్ యజమానులు

కొల్లూరు ప్లాట్ యజమానులు ఇప్పుడు ఒక ఐక్య శక్తిగా మారుతున్నారు. వ్యక్తిగతంగా ఎదుర్కొన్న సమస్యలను సమిష్టిగా పరిష్కరించుకోవాలన్న సంకల్పంతో ముందుకు సాగుతున్నారు.

మెసారా ఇన్‌ఫ్రా ఆధ్వర్యంలో కదులుతున్న ఈ ఉద్యమం, ప్లాట్ యజమానుల ఐక్యతకు నిదర్శనంగా నిలుస్తోంది. "ఒకటై నిలిస్తేనే విజయం సాధ్యం" అన్న నమ్మకంతో వారు ముందుకు సాగుతున్నారు. ఈ ఐక్యతే ఇప్పుడు కొల్లూరు అంశంలో కీలక మలుపు తిప్పుతోంది.

ముగింపు -- హక్కుల సాధనకు ఉద్యమ మార్గం

మొత్తం మీద, కొల్లూరు భూముల వ్యవహారం ఇప్పుడు ఒక ఉద్యమంగా మారింది. అసలైన ప్లాట్ యజమానులు ఐక్యంగా ముందుకు సాగుతూ, తమ హక్కుల సాధన కోసం పోరాడుతున్నారు.

మెసారా ఇన్‌ఫ్రా ఆధ్వర్యంలో కదులుతున్న ఈ ఉద్యమం, చట్టబద్ధత, నమ్మకం, ఐక్యత అనే మూడు సూత్రాలపై నిలిచింది. ఈ మార్గంలో ముందుకు సాగుతున్న యజమానుల కృషి త్వరలోనే ఫలితాలను అందిస్తుందనే ఆశలు వ్యక్తమవుతున్నాయి.

## జనసేన వీరమహిళల చలివేంద్రం



కూకట్‌పల్లి, ఏప్రిల్ 5: సామాజిక సేవా కార్యక్రమాల్లో జనసేన వీర మహిళలు ముందుండటం అభినంద నీయమని కూకట్‌పల్లి జనసేన పార్టీ ఇంచార్జ్ ప్రేమ్ కుమార్ అన్నారు. నియోజకవర్గ పరిధిలోని బోరబండ వివేకానంద నగర్ లో జనసేన పార్టీ వీర మహిళలు ఆధ్వర్యంలో కె.దుర్గా లక్ష్మి మరియు పవన్ ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్ర శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకై మజ్జిగ చలివేంద్రం ఏర్పాటుకు సహకరించిన కె.దుర్గా లక్ష్మిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా సుమారు వేయి మందికి మజ్జిగ పంపిణీ చేశారు. స్థానిక జనసేన వీర మహిళలు వరలక్ష్మి, రజిత, సుకన్య, నారాయణమ్మ, రాధిక తో పాటు పలువురు జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పాఠశాల ప్రాంగణంలో బెల్ట్ షాపు



కామారెడ్డి మండలం రాఘవపూర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాల ఆవరణలో విలేజ్ కమిటీ సభ్యులు బెల్ట్ షాపు తెరిచారు. రాఘవపూర్ గ్రామానికి చెందిన డీ లక్ష్మయ్య 38 వేల రూపాయలతో బెల్ట్ షాపు అవకాశం పొందడం జరిగింది. ఏకంగా పాఠశాలలోనే మందు షాపు పెట్టేయడం మీద స్థానికంగా ఆందోళన వ్యక్తం అవుతోంది.

సంబంధిత శాఖ చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు..

## చిట్వేల్ - రాపూరు ఘాట్ రోడ్డులో ప్రమాదం



నెల్లూరు జిల్లా రాపూరు (బి.యన్. యస్) రాపూరు–రాజంపేట రోడ్డుమార్గంలో అన్నమయ్య జిల్లా చిట్వేలి మండల పరిధిలో ఆదివారం రోడ్డు ప్రమాదం జరిగింది. చిట్వేల్ –రాపూరు ఘాట్ రోడ్డులో ఎదురెదురుగా వస్తున్న లారీ, కారు బలంగా ఢీకొన్నాయి. చిట్వేల్ నుంచి నెల్లూరు వెళ్తున్న లారీ, నెల్లూరు నుంచి వస్తున్న కారు ప్రమాదానికి గురయ్యాయి. ఈ ఘటనలో కారులోని ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి. అదృష్టవశాత్తూ ఎవరికీ ప్రాణనష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. సమాచారం అందుకున్న చిట్వేల్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. వాహనాల రాకపోకలకు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకున్నారు.

## మంటల్లో కాలిపోయిన ఆర్టీసీ బస్సు



కడపజిల్లా (బిఎన్ఎస్) ఏప్రిల్ 05: కదిరిడిపోకు చెందిన ఆర్టీసీ బస్సు వేంపల్లి నుంచి కదిరికి వెళ్తుండగా ప్రమాదవశాత్తు వేంపల్లి మండలంలోని వీరన్నగట్టుపల్లి వద్ద 11కెవి విద్యుత్ వైర్లు తగిలి ఆర్టీసీ బస్సు మంటల్లో చిక్కుకున్న సంఘటన వెలుగు చూసింది. విద్యుత్ వైర్లు బస్సు టాప్ పై తగలడంతో ఆర్టీసీ బస్సులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీనితో బస్సులో ప్రయాణికులు కేకలు వేయడంతో ఆర్టీసీ బస్సును డ్రైవర్ చాకచక్యంతో ఆపడమైనది. అనంతరం బస్సులోని ప్రయాణికులు అందరూ సురక్షితంగా


బయటపడ్డారు. క్రమేపి మంటలు వ్యాపించడంతో పూర్తిగా ఆర్టీసీ బస్సు మంటల్లో కాలిపోయింది. వెంటనే స్థానికుల సమాచారం మేరకు ఫైర్ అధికారులకు సమాచారం అందడంతో ఘటనా స్థలానికి చేరుకొని మంటలను పూర్తిగా అదుపు చేశారు.దీనితో బస్సులోని ప్రయాణికులు తృటిలో పెను ప్రమాదం తప్పడంతో ఊపిరి పీల్చుకున్నారు.

## చింతల్ లో భారీ డ్రగ్స్ పట్టువేత

### 316 గ్రాముల మెత్తఫెటమైన్, దాదాపు 63 లక్షల రూపాయల విలువైన డ్రగ్స్ స్వాధీనం



కుత్బుల్లాపూర్, 05 ఏప్రిల్ (బిఎన్ఎస్): మెత్తఫెటమైన్ విక్రయిస్తున్న ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి లక్షల్లో విలువైన మత్తు మందును స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇప్పుడు చూద్దాం. కుత్బుల్లాపూర్ డీసీపీ కార్యాలయంలో డీసీపీ కోటిరెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు.





జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని చింతల్ సమీపంలో నిషేధిత మత్తు మందు మెత్తఫెటమైన్ విక్రయిస్తున్న ఇద్దరు నిందితులను కుత్బుల్లాపూర్ ఎస్ఓటీ పోలీసులు అరెస్ట్ చేసినట్లు తెలిపారు."గోప్య సమాచారం ఆధారంగా చర్యలు తీసుకుని ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నాం. వారి వద్ద నుంచి 316 గ్రాముల మెత్తఫెటమైన్, దాదాపు 63 లక్షల రూపాయల విలువైన డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నాం." పోలీసులు నిందితుల వద్ద నుంచి 316 గ్రాముల మెత్తఫెటమైన్‌తో పాటు 2 వెయింగ్ మిషన్లు, 2 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. డ్రగ్స్ రవాణా, విక్రయం పై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. నిందితులను కోర్టులో హాజరు పరచి రిమాండ్‌కు తరలించినట్లు వెల్లడించారు. నగరంలో డ్రగ్స్ కార్యకలాపాలపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఆకుతోట చంద్రమ్మకు ఘన నివాళి అర్పించిన రామ రాజేష్ ఖన్నా



వరంగల్, 05 ఏప్రిల్ (బిఎన్ఎస్): నాగేంద్రనగర్ మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ సమీపంలోని నివాసం వద్ద నిర్వహించిన ఆకుతోట చంద్రమ్మ దశదిన కర్మ కార్యక్రమానికి రామ రాజేష్ ఖన్నా హాజరై చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఆరోగ్యమిషన్ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సంఘం ఏఐటీయూసీ అనుబంధం ఆకుతోట చంద్రమ్మకు ఘన నివాళి అర్పించిన రామ రాజేష్ ఖన్నా,మాట్లాడుతూ, ఆకుతోట చంద్రమ్మ సేవలను స్మరించుకున్నారు.కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో, యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నూకల అంజి యాదవ్,వరంగల్ జిల్లా పట్టణ ప్రాథమికఆరోగ్య కేంద్రాల ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు గూడెపు ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసేవలో ముందంజలో ఉన్న నాయకులకు ఘన సన్మానం



రావులపాలెం.(బిఎన్ఎస్)ఏప్రిల్. 5.కోనసీమ జిల్లా జిల్లా కొత్తపేట నియోజకవర్గంలో ప్రజాసేవకు అంకితభావంతో పనిచేస్తున్న గ్రామస్థాయి ప్రజాప్రతినిధులకు ఘనంగా అభినందన సన్మానం నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ సందర్భంగా చెముడు లంక సర్పంచ్ తమ్మన్న శ్రీను, ఆలమూరు ఉపసర్పంచ్ చల్లా లక్ష్మి భూషణం, వార్డ్ మెంబర్లు లంకే వెంకట రెడ్డి, ఎరుకొండ గణేష్, ఎలుగుబంట్ల భూరయ్యలను సత్కరించారు. ఈ సన్మాన కార్యక్రమంలో.కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి,ప్రముఖ పారిశ్రామిక వేత్త, జాతీయ అవార్డు గ్రహీత, రాష్ట్ర కాపు సంఘం ట్రెజరర్, అంబేద్కర్ కొనసీమ జిల్లా కాపు సంఘం అధ్యక్షులు డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు పాల్గొని, వారి సేవలను విశేషంగా కొనియాడారు.చిర్ల జగ్గిరెడ్డి మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం ఈ నాయకులు చూపుతున్న కృషి అభినందనీయం అని అన్నారు. ప్రజల మధ్య ఉండి వారి సమస్యలను అర్థం చేసుకొని పరిష్కరించే విధానం ప్రతి ప్రజాప్రతినిధికి ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు.డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు మాట్లాడుతూ, ఈ నాయకులు తమ బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తూ గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని తెలిపారు. వారి సేవాభావం, ప్రజల పట్ల ఉన్న నిబద్ధత యువతకు ప్రేరణగా నిలుస్తుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భక్తులతో మర్యాదగా ప్రవర్తించండి - గుడి ఇవో



ఇంద్రకీలాద్రి బిఎన్ఎస్ ఏప్రిల్ 5 : దుర్గమ్మను దర్శించుకునేందుకు వచ్చిన భక్తుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని,సామాన్య భక్తుడే ముఖ్యం అని దుర్గమ్మ ఆలయ ఈవో వీకే శీనా నాయక్ అన్నారు.

శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో విధులు నిర్వర్తించే ఉద్యోగులు భక్తుల పట్ల అత్యంత మర్యాదతో, అభిమానంతో వ్యవహరించాలని ఆలయ కార్యనిర్వహణాధికారి వీకే శీనా నాయక్ స్పష్టం చేశారు. ఆదివారం సాయంత్రం దేవస్థానంలోని వివిధ కీలక విభాగాల సిబ్బందికి నిర్వహించిన ప్రత్యేక శిక్షణ తరగతుల్లో ఆయన పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ కీలక అంశాలపై ఉద్యోగులకు దిశానిర్దేశం చేశారు.

భక్తుడి సంతృప్తి ప్రథమ కర్తవ్యం: దేవాలయానికి వచ్చే ప్రతి భక్తుడు అమ్మవారి దర్శనం ముగించుకుని వెళ్లేటప్పుడు సంతృప్తితో వెళ్లాలని, వారి పట్ల చిరునవ్వుతో సేవలందించాలని సూచించారు.

కీలక విభాగాలపై దృష్టి: అన్నదానం, ఫెస్టివల్ సెక్షన్, పూజా విభాగాలు, స్టేషనరీ వంటి భక్తులతో నేరుగా సంబంధం ఉన్న విభాగాల సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

చట్టం మరియు నిబంధనల అమలు: ఎండోమెంట్ యాక్ట్ (దేవాదాయ చట్టం) మరియు రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటిస్తూ, పారదర్శకమైన సేవలు అందించాలని వివరించారు.

వ్యవహార శైలిలో మార్పు: భక్తులతో ఎలా మాట్లాడాలి, రద్దీ సమయాల్లో సంయమనంతో ఎలా వ్యవహరించాలి అనే అంశాలపై సిబ్బందికి అవగాహన కల్పించారు.

"సామాన్య భక్తుడే మన దేవస్థానానికి అత్యంత ముఖ్యమైన వ్యక్తి. వారికి మెరుగైన సేవలందించి, భక్తుల సంతృప్తి స్థాయిని పెంపొందించడమే మన లక్ష్యం." అని ఈవో శీనా నాయక్ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ సిహెచ్ రంగారావు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ శ్రీ పి. చంద్రశేఖర్, శ్రీ కె. గంగాధర్, దేవస్థానంలోని వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తుల సౌకర్యార్థం భవిష్యత్తులోనూ ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు మరిన్ని నిర్వహిస్తామని ఈవో తెలిపారు.

# బాబు జీ కి ఘన నివాళి



నల్లగొండ (బీఎన్ఎస్): మాజీ ఉప ప్రధాన మంత్రి, స్వాతంత్ర్య సమరయోధుడు డాక్టర్ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు జిల్లా కేంద్రంలో జరిగిన వేడుకలలో జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ నగర మేయర్ బుల్లి చైతన్య తదితరులు పాల్గొని జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పోరాడిన వ్యక్తి జాగ్జీవన్ రామ్ అన్నారు.. సమానత్వం, సామాజిక సామరసత కోసం పని చేసి దళిత అణగారిన వర్గాలను చైతన్యం చేశారని అన్నారు.. జిల్లాలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, స్వచ్ఛంద సంఘాల ఆధ్వర్యం లో జాగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## బీజేపీ ఆధ్వర్యంలో బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



నెల్లూరు జిల్లా రాపూరు(బి.యన్.యస్):-భారత దేశ ఉప ప్రధాని బాబు జగజ్జీవన్ రామ్ 117 వ జన్మ దిన సందర్భంగా రాపూరు మండలం బీజేపీ అధ్యక్షులు దూడల పెంచలయ్య ఆధ్వర్యంలో రాపూరు మండల పరిధిలోని తుమాయి రోడ్ సెంటర్లలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం బీజేపీ నాయకులు మాట్లాడుతూ దేశ రాజకీయాలలో ఆయన చెరగని ముద్ర వేసినారు. బీహార్ లోని చందువా గ్రామంలో సామాన్య రైతు కుటుంబంలో జన్మించినారు. ఈయన బెనారస్ హిందూ యూనివర్సిటీ లో ఉన్నపుడు షెడ్యూల్ కులాల ఏకీకృతం చేయడానికి కృషిచేసినారు. దళితులుకు ఓటు హక్కుకోసం హమ్మండ్ కమిషన్ ముందు వాదనలు వినిపించారు.దేశంలోని అతిపిన్న వయసులో కాబినెట్ మంత్రి గా దాదాపు 40 సంవత్సరా లు చట్ట సభలలో సభ్యునిగా కొనసాగినారు. జనతా ప్రభుత్వం లో దేశ ఉప ప్రధానిగా కొనసాగినారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు దూడల పెంచలయ్య, ప్రధాన కార్యదర్శి తిక్కమ నేని వెంకటరత్నం నాయుడు, రాజశేఖర్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుండవోలు ముంపు ప్రాంత పొలాలను పరిశీలించిన వీఆర్వో, సర్వేయర్



నెల్లూరు జిల్లా రాపూరు (బి.యన్.యస్):-నెల్లూరు జిల్లా రాపూరు మండలం గుండవోలు గ్రామంలోని కండలేరు జలాశయ ముంపుకు గురైన పొలాలను జిల్లా రెవెన్యూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వీఆర్వో సుబ్బయ్య, సర్వేయర్ గోపి పరిశీలించారు. వివరాల్లోకెళితే గుండవోలు గ్రామంలోని తెలుగు గంగ ముంపు గురువైన పొలాలకు నష్టం పరిహారం అందని రైతులు గ్రీవెన్స్ లో కలెక్టర్ కి వినతి పత్రం అందించారు. గ్రీవెన్స్ లో ఇచ్చిన వినతి పత్రాన్ని పరిశీలించిన అనంతరం ఉన్నతాధికారులు రాపూరు రెవెన్యూ కార్యాలయానికి ముంపు గురైన పొలాల వివరాలు సేకరించవలసిందిగా ఆదేశించారు. దీనిలో భాగంగా గుండవోలు విఆర్ఓ సుబ్బయ్య సర్వేయర్ గోపి శనివారం నాడు గ్రామంలోని ముంపు పొలాలను పరిశీలించారు. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు పొలాలను పరిశీలించామని అన్ని వివరాలను ఉన్నతాధికారులకు తెలియజేసి రైతులకు తగిన న్యాయం జరిగేలా చూస్తామని వీఆర్వో సుబ్బయ్య అన్నారు.

## అవినీతికీ పాల్పడిన హౌసింగ్ అధికారులను విధుల నుండి తొలగించరా..?




కడపజిల్లా (బిఎన్ఎస్) ఏప్రిల్ 05: గతంలో మైదుకూరు హౌసింగ్ కార్యాలయంలో ఎంఐసీలు మరియు వర్క్ ఇన్స్పెక్టర్లుగా విధులు నిర్వహిస్తున్న అధికారులు అవినీతికి పాల్పడినట్లు రుజువైన విధుల నుండి తొలగించకపోవడం వెనుక అంతర్యం ఏమిటని అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా అధ్యక్షులు పెద్దల్లపల్లి ప్రభాకర్ ప్రశ్నించారు. , మైదుకూరు నియోజకవర్గం లోని బ్రహ్మంగారిమఠం మండలంలో మండల హౌసింగ్ అధికారిగా పనిచేస్తున్న కే.నాగజ్యోతి మరియు మైదుకూరు హౌసింగ్ అధికారిగా పనిచేస్తున్న ప్రమోద్ కుమార్ లతోపాటు వర్క్ఇన్స్పెక్టర్లు రామచంద్రయ్య,సుహాసినిలు గతంలో మైదుకూరు హౌసింగ్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న సమయంలో భారీస్థాయిలో అవినీతికి పాల్పడి స్టీలు,సిమెంటు బ్లాక్ మార్కెట్లో అమ్ముకున్నారని వివిధ పత్రికల్లో వార్తలు వచ్చాయి.

విజిలెన్స్ డిఈ చంద్రశేఖర రాజు గతేడాది మార్చి 11న మైదుకూరు రూరల్ మరియు అర్బన్ హౌసింగ్ గోడౌన్లలో తనిఖీలు జరిపి గోడౌన్లలో ఉన్న స్టాకు ఆన్లైన్లో ఉన్న స్టాకు తేడాలు ఉన్నాయని గుర్తించారు. మార్చి 17న విజిలెన్స్ చీఫ్ విజిలెన్స్ అధికారి విజయవాడ కు నివేదికలు అందజేయగా భారీ స్థాయిలో అవినీతికి పాల్పడ్డారని ధ్రువీకరించారు . హౌసింగ్ కార్పొరేషన్ ఎండి శివప్రసాద్ ఆగస్టు 2025లో కడపజిల్లా కలెక్టర్ గారికి పైన పేర్కొన్న అధికారులు భారీ స్థాయిలో అవినీతికి పాల్పడ్డారు. వీరు కాజేసిన ప్రజాధనాన్ని తిరిగి కట్టించుకొని వీరిని విధుల నుండి తొలగించమని ఉత్తర్వులు ఇచ్చారు. జిల్లా అధికారులు కనీసం చర్యలు తీసుకోకపోవడం వెనక ఆంతర్యం ఏమిటని ప్రభాకర్ ప్రశ్నించారు.

# బాబు జగజీవన్ రామకు నివాళులర్పించిన చంద్రబాబు



అమరావతి ,ఏప్రియల్ 5(బిఎన్ఎస్): మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతిని పురస్కరించుకుని క్యాంపు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామి, నేతలు, కంచర్ల శ్రీకాంత్, ఉండవల్లి శ్రీదేవి, పిల్లిమాణిక్యాలరావు, బాలకోటయ్య తదితరులతో కలిసి బాబూ జగ్గజీవన్ రామ్ చిత్రపటానికి నివాళులు

ఈ సందర్భంగా జగజ్జీవన్ రామ్ అందించిన సేవల్ని కొనియాడిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

దేశంలో వ్యవసాయాన్ని ఆధునీకరించటంతో పాటు ఆహార సంక్షోభ సమయంలో దేశాన్ని గట్టెక్కించారని కీర్తించిన ముఖ్యమంత్రి

పారిశ్రామిక వివాదాల చట్టం, కనీస వేతనాలు, ప్రావిడెంట్ ఫండ్ లాంటి ఎన్నో సంస్కరణలు అమలు చేసిన మహనీయుడని పేర్కొన్న సీఎం చంద్రబాబు

బాబూ జగ్జీవన్ రామ్ స్ఫూర్తితోనే ప్రభుత్వం నడుస్తోందని.. ఎస్సీల్లోని అన్ని కులాలకూ సమాన అవకాశాలు దక్కాలనే వర్గీకరణ చేశామని తెలిపిన ముఖ్యమంత్రి

దళిత వర్గాలకు న్యాయం జరగాలన్నదే టీడీపీ విధానం, ఎస్సీల అభ్యున్నతి కోసం పనిచేసిన పార్టీ టీడీపీనే


ఉమ్మడి ఏపీలో జగజ్జీవన్ రామ్ రాష్ట్ర మంతటా పర్యటించారు. ఎన్టీఆర్‌తో జగజ్జీవన్ రామ్‌కు సన్నిహిత సంబంధాలు ఉన్నాయి.

బాబూ జగజ్జీవన్ రామ్ విగ్రహాన్ని దేశంలోనే తొలిసారిగా హైదరాబాద్‌లో ఏర్పాటు చేసి ఆయనకు నివాళి అర్పించాం

ఎస్సీ వర్గీకరణతో అన్ని సామాజిక వర్గాలకూ న్యాయం చేశాం. ఎస్సీల్లోని అన్ని కులాలకూ సమ న్యాయం జరగాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం

దళితుల సాధికారిత కోసమే ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందన్న ముఖ్యమంత్రి

## అమరావతి శాశ్వతం కావాలని ఇంద్రకీలాద్రిపై గణపతి హోమం.



ఇంద్రకీలాద్రి ,05 ఏప్రిల్ 2026 (బిఎన్ఎస్): ఆంధ్రుల ప్రజా రాజధాని అమరావతికి భారత పార్లమెంట్ లో చట్టబద్దత కల్పించిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి, అమరావతి మహోజ్వల మైన అభివృద్ధి కోసం ఇంద్రకీలాద్రిపై గణపతి హోమం నిర్వహించారు. రాష్ట్ర ప్రజలకు అన్నింటా సర్వత్రా విజయాలు సంప్రాప్తించాలనే సంకల్పంతో సంకష్టహర చతుర్థి పురస్కరించుకుని గణపతి హోమం, నవ చండీ హోమం నిర్వహించినట్లు వైదిక కమిటీ తెలిపారు.

ఆలయ స్థానాచార్య శ్రీ వి. శివ ప్రసాద్ శర్మ, ఉప ప్రధాన అర్చకులు శ్రీ కోట ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిగాయి.

రాజధాని అమరావతికి భారత పార్లమెంట్ లో చట్టబద్దత కల్పించిన సందర్భంగా దుర్గా మల్లేశ్వరుల దర్శనం కోసం విచ్చేసిన భక్తులకు ఉచిత ప్రసాదం గా అమ్మవారి లడ్డు ప్రసాదం పంపిణీను చైర్మన్, ఈవో, అర్చకులు ప్రారంభించారు.

## వీకెండ్ డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 205 మందిపై కేసులు

### సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసుల విస్తృత తనిఖీలు



గచ్చిబౌలి సైబరాబాద్,(బిఎన్ఎస్ మీడియా): సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వీకెండ్ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో భారీగా మద్యం సేవించి వాహనాలు నడిపిన కేసులు వెలుగులోకి వచ్చాయి.

ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన ఈ ప్రత్యేక డ్రైవ్‌లో మొత్తం 205 మందిపై కేసులు నమోదు చేసినట్లు సైబరాబాద్ ట్రాఫిక్ డిసిపి ఐ రంజన్ రతన్ కుమార్ తెలిపారు.

తనిఖీల్లో పట్టుబడిన వారిలో 170 మంది ద్విచక్ర వాహనదారులు, 8 మంది ఆటో డ్రైవర్లు, 27 మంది కార్ డ్రైవర్లు ఉన్నారు. హెవీ వాహనదారులపై ఒక్క కేసు కూడా నమోదు కాలేదు.

బ్లడ్ ఆల్కహాల్ కాన్సన్ట్రేషన్ (బిఎసి) ఆధారంగా కేసులను విశ్లేషించగా, 190 మంది 36 ఎంజీ/100 ఎంఎల్ నుంచి 200 ఎంజీ/100 ఎంఎల్ మధ్య, 12 మంది 201 ఎంజీ నుంచి 300 ఎంజీ మధ్య, 3 మంది 301 ఎంజీ నుంచి 550 ఎంజీ వరకు ఆల్కహాల్ మోతాదుతో వాహనాలు నడిపినట్లు పోలీసులు గుర్తించారు.

పట్టుబడిన వారందరినీ చట్టపరంగా కోర్టులో హాజరుపరచనున్నట్లు అధికారులు తెలిపారు. మద్యం సేవించి వాహనం నడపడం తీవ్రమైన నేరమని పునరుద్ఘాటించిన పోలీసులు, మత్తులో డ్రైవింగ్ చేసి ప్రమాదాలకు కారణమైతే భారతీయ న్యాయ సంహిత--2023లోని సెక్షన్ 105 కింద కేసులు నమోదు చేసి, గరిష్ఠంగా 10 సంవత్సరాల జైలు శిక్షతో పాటు జరిమానా విధించే అవకాశం ఉందని హెచ్చరించారు.

ఇదిలా ఉండగా, గత వారం (మార్చి 30 నుంచి ఏప్రిల్ 4 వరకు) నమోదైన డ్రంక్ డ్రైవింగ్ కేసుల్లో 47 కేసులను కోర్టులు పరిష్కరించాయి. వీరిలో ఒకరికి జరిమానా తో పాటు సామాజిక సేవ శిక్ష విధించగా, మిగతా 46 మందికి జరిమానాలు విధించినట్లు ట్రాఫిక్ పోలీసులు తెలిపారు.

## రాపూరులో ఈస్టర్ వేడుకలు



నెల్లూరు జిల్లా రాపూరు(బి.యన్.యస్):-నెల్లూరు జిల్లా రాపూరు పట్టణంలో సుమారు 100 సంవత్సరాలు పైబడి..ప్రఖ్యాతి గాంచిన ాాూాజ లూథరన్ చర్చ్ లో ఈస్టర్ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు..యేసుక్రీస్తు పునరుత్థానాన్ని స్మరించుకుంటూ క్రైస్తవులు ఆదివారం తెల్లవారుజాము చర్చికి పోటెత్తారు..లూథరన్ చర్చ్ బిషప్ మొదటి ఆరాధనలో పాల్గొని క్రైస్తవులకు ప్రత్యేక సందేశాన్ని అందించి మానవళి పాప వియోచన కోసం యేసు చేసిన త్యాగాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తూ..చిన్న పెద్ద తేడా లేకుండా క్రైస్తవులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కొవ్వొత్తులు వెలిగించి ప్రత్యేక ప్రార్థనలు చేస్తూ.. పరస్పరం ఈస్టర్ శుభాకాంక్షలు తెలుపుకుంటూ.. ఆనందాన్ని పంచుకున్నారు..చర్చి ప్రాంగణమంతా భక్తి గీతాలు కీర్తనలతో అధ్యత్మక వాతావరణం నెలకొంది..చర్చిని రంగురంగుల విద్యుత్ దీపాలతో సుందరవణంగా అలంకరించారు..

## బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



రాజమహేంద్రవరం (బిఎన్ ఎస్) ఏప్రిల్. 5 వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నగర ఎస్సీ సెల్ జనరల్ సెక్రెటరీ చింతాడ సురేష్ కుమార్ ఆధ్వర్యంలో మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాజమండ్రి స్థానిక బైపాస్ రోడ్ లోని సిమెంటరీ పేట జంక్షన్ వద్ద గల డాక్టర్ బాబు జగజీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రుడా మాజీ చైర్ పర్సన్ మేడపాటి షర్మిల రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నగర ఎస్సీ సెల్ జనరల్ సెక్రెటరీ చింతాడ సురేష్ కుమార్ మాట్లాడుతూ మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ ఆదేశాల మేరకు మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మాజీ ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ కు భారతరత్న అవార్డుతో కేంద్ర ప్రభుత్వం సత్కరించాలని కోరారు..

# సినిమా న్యూస్



## అదృష్టం అంటే ఈమెదే

మోస్ట్ క్యూటెస్ట్ బ్యూటీ సారా అర్జున్ గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. ఈ ముద్దుగుమ్మ తమిళ నటుడు విక్రమ్ హీరోగా రూపొందిన 'థైవ తిరుమల్'లో చైల్డ్ ఆర్టిస్టుగా నటించి మంచి గుర్తింపును సంపాదించుకుంది. కొంతకాలం క్రితం ఈమె తెలుగులో రాజేంద్రప్రసాద్ ప్రధాన పాత్రలో రూపొందిన 'దాగుడుమూతల దండాకోర్'లో నటించి ప్రేక్షకులను అలరించింది. ప్రస్తుతం ఈమె సినిమాల్లో హీరోయిన్ మరియు కీలక పాత్రల్లో నటిస్తూ మంచి జోష్‌లో కెరీర్‌ను ముందుకు సాగిస్తుంది. రీసెంట్ టైంలో ఈమెకు వరుసగా భారీ పాన్ ఇండియా చిత్రాల్లో అవకాశాలు దక్కుతున్నాయి.

కొంతకాలం క్రితం మణిరత్నం దర్శకత్వంలో రూపొందిన పొన్నియిన్ సెల్వన్ అనే భారీ బడ్జెట్ పాన్ ఇండియా చిత్రంలో నటించి ప్రేక్షకులను అలరించింది. రణవీర్ సింగ్ హీరోగా ఆదిత్య ధర్ దర్శకత్వంలో తెరకెక్కిన ధురంధర్, ధురంధర్: ది రివెంజ్ చిత్రాల్లో ఈమె హీరోయిన్‌గా నటించింది. ఈ రెండు సినిమాలు మంచి విజయాలను అందుకోవడంతో ఈమెకు ఇండియా వ్యాప్తంగా గుర్తింపు లభించింది. ఇక దీంతో వరుసగా ఈ బ్యూటీకి పాన్ ఇండియా చిత్రాల్లో, సూపర్ క్రేజ్ ఉన్న సినిమాలో అవకాశాలు దక్కుతున్నట్లు తెలుస్తోంది.



## ఐటమ్ సాంగ్‌లో జిగేల్ రాణి


టాలీవుడ్ యువ నటుడు విజయ్ దేవరకొండ ప్రస్తుతం రవికిరణ్ కోలా దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'రౌడీ జనార్ధన' చిత్రంలో హీరోగా నటిస్తున్నారు. ఈ సినిమాలో కీర్తి సురేష్ హీరోయిన్‌గా నటించనున్నారు. ఈ మూవీని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు మరియు శిరీష్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. కొంతకాలం క్రితం ఈ సినిమా నుండి విడుదలైన గ్లింప్స్ వీడియో ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం చిత్ర షూటింగ్ శర వేగంగా సాగుతోంది. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఓ క్రేజీ వార్త వైరల్ అవుతుంది.

ప్రస్తుతం అందుతున్న సమాచారం ప్రకారం 'రౌడీ జనార్ధన'లో ఒక ఐటమ్ సాంగ్ ఉండనుందని, ఈ పాటను పూజా హెగ్డే తో ప్లాన్ చేస్తున్నట్లు, ఆమెతో మేకర్స్ ఇప్పటికే సంప్రదించినట్లు, పూజా కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. పూజా హెగ్డే 'రంగస్థలం'లోని జిగేలు రాణి ఐటమ్ సాంగ్ ద్వారా భారీ క్రేజ్ సంపాదించగా, ఆ తర్వాత ఎఫ్2 మరియు కూలీ చిత్రాల్లో కూడా స్పెషల్ సాంగ్స్ ప్రేక్షకులకు అలరించింది. ఈ నేపథ్యంలో 'రౌడీ జనార్ధన'లో పూజ్జా హెగ్డే ఐటమ్ సాంగ్ చేయనున్నట్లు వార్తలు రావడంతో దీనిపై అంచనాలు భారీగా పెరిగాయి.

## రష్మిక బర్త్‌డే సందర్భంగా 'మైసా' కొత్త పోస్టర్ విడుదల

మోస్ట్ టాలెంటెడ్ నటి రష్మిక మందన్న ప్రస్తుతం పలు చిత్రాల్లో నటిస్తూ బిజీగా కొనసాగుతోంది. అయితే ఆమె నటిస్తున్న సినిమాల్లో ప్రేక్షకుల్లో భారీ అంచనాలు ఏర్పరచుకున్న చిత్రం 'మైసా'. ఈ లేడీ ఓరియెంటెడ్ చిత్రంలో రష్మిక ప్రధాన పాత్రలో కనిపించబోతుంది. ఇప్పటివరకు ఈ సినిమా నుంచి పెద్దగా ప్రచార చిత్రాలను విడుదల చేయలేదు. అయినప్పటికీ ఇప్పటికే విడుదలైన పోస్టర్ల ద్వారానే ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో మంచి అంచనాలు ఏర్పడ్డాయి. ముఖ్యంగా రష్మిక పాత్రకు సంబంధించిన లుక్స్ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. ఇక ఈరోజు రష్మిక పుట్టినరోజు సందర్భంగా మూవీ యూనిట్ మరో కొత్త పోస్టర్‌ను విడుదల చేసింది. ఈ పోస్టర్ పూర్తిగా బ్లాక్ అండ్ వైట్‌లో ఉండటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పోస్టర్‌లో రష్మిక ముఖం నిండా మట్టి, అలాగే రక్తపు మరకలతో కనిపిస్తూ రా అండ్ రస్టిక్ లుక్‌లో దర్శనమిచ్చింది.

ఆమె లుక్ ఎంతో పవర్‌ఫుల్‌గా ఉండటంతో ఈ పోస్టర్ ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంటోంది. దాంతో ఈ సినిమాపై అంచనాలు మరింతగా పెరిగాయి. ఈ చిత్రంలో రష్మిక గోండు తెగకు చెందిన యోధురాలిగా, అత్యంత పవర్‌ఫుల్ పాత్రలో కనిపించబోతున్నట్లు సమాచారం. ఈ చిత్రానికి రవీంద్ర పూలే దర్శకత్వం వహిస్తున్నారు. పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతున్న ఈ చిత్రాన్ని అజయ్ సయ్యపురెడ్డి, అనిల్ సయ్యపురెడ్డి, వీరసాయి గోప సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి జేక్స్ బిజోయ్ సంగీతాన్ని అందిస్తున్నారు. భారీ స్థాయిలో తెరకెక్కుతున్న ఈ పాన్ ఇండియా చిత్రం 2026లో ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రస్తుతం విడుదలైన పోస్టర్‌కు మంచి స్పందన లభిస్తుండటంతో 'మైసా' సినిమా విడుదలపై ప్రేక్షకుల్లో ఆసక్తి రోజురోజుకు పెరుగుతోంది.




## 'కనకదుర్గ'గా రాబోతున్న అల్లరి నరేష్

టాలీవుడ్ ఇండస్ట్రీలో అద్భుతమైన గుర్తింపును సంపాదించుకున్న నటులలో అల్లరి నరేష్ ఒకరు. కెరీర్ ప్రారంభంలో కామెడీ చిత్రాలతో ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్న ఈయన, ఈ మధ్యకాలంలో మాత్రం వైవిధ్యమైన కథాంశాలతో కూడిన సినిమాల్లో ఎక్కువగా నటిస్తున్నాడు. నాంది సినిమాతో మంచి విజయాన్ని అందుకున్న తర్వాత, అదే స్థాయి విజయాలను సాధించేందుకు ప్రయత్నిస్తున్నప్పటికీ, ఆ తర్వాత వచ్చిన వైవిధ్యమైన సినిమాలు ఆశించిన ఫలితాలను ఇవ్వలేకపోయాయి. ఇటీవల ఈ నటుడు 12ఎ రైల్వే కాలనీ చిత్రంతో ప్రేక్షకులను పలకరించాడు. అయితే ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో విజయాన్ని అందుకోలేదు. ప్రస్తుతం అల్లరి నరేష్ పలు ప్రాజెక్ట్‌లతో బిజీగా ఉన్నాడు.



ఇప్పటికే 'ఆల్కహాల్' అనే సినిమాలో నటిస్తున్న నరేష్, తాజాగా మరో కొత్త సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. దర్శకుడు ప్రదీప్ మద్దాలి దర్శకత్వంలో, రచయిత--నిర్మాత బి.వి.ఎస్ రవి నిర్మాణంలో ఈ కొత్త చిత్రం రూపొందబోతున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమా డివోషనల్ టచ్‌తో రూపొందబోతుందని సమాచారం. ఈ నేపథ్యంలో చిత్రానికి 'కనకదుర్గ' అనే పవర్‌ఫుల్ టైటిల్‌ను ఫిక్స్ చేసినట్లు టాలీవుడ్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. మరికొన్ని రోజుల్లోనే ఈ సినిమా లాంచింగ్ కార్యక్రమం జరగనున్నట్లు తెలుస్తోంది. ఇక ఈ మూవీ లాంచింగ్ కార్యక్రమానికి సురేఖ కొణిదెల, స్వప్న దత్, విద్య కొప్పినీడి, జాహ్నవి నారంగ్, సుప్రియ యార్లగడ్డ తదితరులు ముఖ్య అతిథులుగా విచ్చేయనున్నట్లు సమాచారం.